# గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో

గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో
చంద్రగిరి భామల్లారా నీలగిరి కన్యల్లారా
గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో

దుక్కూ దుక్కూ దున్నేరట
యేమీ దుక్కు దున్నేరట
రాజా గారీ తోటాలోనా
జామీదుక్కూ దున్నేరట
గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో

విత్తూ విత్తూ వేశారట
యేమీ విత్తూ వేశారట
రాజాగారీ తోటాలోనా
జామీ విత్తూ వేశారట
గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో

కాయా కాయా కాసినదట
యేమీ కాయా కాసిందట
రాజాగారీ తోటాలోనా
జామీకాయా కాసిందట
గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పండూ పండూ పండిందంట
యేమీ పండూ పండిందంట
రాజాగారీ తోటాలోనా
జామీ పండూ పండిందంట
గొబ్బీయళ్ళో గొబ్బీయళ్ళో గొబ్బీయళ్ళో

అవునాటే అక్కల్లారా
చంద్రగిరి భామల్లారా
నీలగిరి కన్యల్లారా
తామరగిరి మొగ్గల్లారా
గొబ్బీయళ్ళో గొబ్బీయళ్ళో గొబ్బీయళ్ళో

**Keywords: gobbIyaLLO gobbIyaLLO, gobbi pATalu, gobbi pATa, jAnapada pATalu, jaanapada sAhityam, jaanapada saahityam**



PDF created with pdfFactory trial version www.pdffactory.com